నవతెలంగాణ
నవ్యత తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
బుధవారం | సెప్టెంబర్ 18, 2024 | www.navatelangana.com

ప్రయివేటు ఆస్పత్రులు నిబంధనలు పాటించాలి

డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ విద్య

నవతెలంగాణ-బాన్సువాడ(నసురుల్లాబాద్)



ప్రభుత్వ నిబంధనలకు లోబడి ప్రైవేటు ఆసుపత్రులు పని చేయాలని, నిబంధనలు పాటించని ఆసుపత్రులపై చర్యలు తప్పవని జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ విద్య హెచ్చరించారు. ఆమె మంగళవారం బాన్సువాడ పట్టణంలో పలు ప్రవేట్ ఆసుపత్రిలను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ రికార్డులను, అనుమతి పత్రాలను పరిశీలించారు. ఆమె వెంట కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దయానంద్, సిబ్బంది తదితరులున్నారు.

ఇరువర్గాల మధ్య ఘర్షణ

గణేష్ నిమ్మజనంలో అపశృతి

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్



ఇరువర్గాలను చెదరగొడుతున్న పోలీసులు

మండల కేంద్రంలోని తండాలో మంగళవారం రోజున గణేష్ నిమ్మజనం పూర్తి చేసుకొని తిరిగివస్తున్న క్రమంలో తండాలో రెండు వర్గాల మధ్య ఘర్షణ నెలకొంది .వివరాలకై బిచ్కుంద సిఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని తండాలో గణేష్ నిమ్మజనం ఉత్సవాల్లో ఒక యువకుని నెట్టడంతో అదే మనసులో పెట్టుకొని రెండు వర్గాల వారు పాత కక్షలతో పరస్పర దాడులకు దిగారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టిన గొడవలు అధపులోకి రాకపోవడంతో బిచ్కుంద సిఐ కి సమాచారం అందించగాపిట్లం,బిచ్కుంద,ఎస్ఐ బృందంతో అక్కడికి చేరుకొని గోడవలు చేసుకుంటున్న వారిని చెధరగొట్టి కొందరిని స్థానిక పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఫిర్యాదులు ఇస్తే స్వీకరించిన తరువాత ఇరువర్గాల వారిపై కేసునమోదు చేస్తామని సిఐ,నరేశ్ తెలిపారు.

శోభయమానం.. నిమజ్జనోత్సవం



- అట్టహాసంగా వినాయక నిమజ్జనం
- వెళ్లి రావయ్య వినాయక అంటూ వీడ్కోలు
- గణనాథుల నిమజ్జనం వేళ ప్రత్యేక పూజలు
- ఆకట్టుకున్న సార్వజనిక్ గణేశ్ మండలి రథయాత్ర

నవతెలంగాణ-కంఠేశ్వర్/నిజామాబాద్‌సిటీ



నగరంలోని వినాయకుల బావిలో వినాయకుడిని నిమజ్జనం చేస్తున్న పలువురు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మంగళవారం వినాయక నిమజ్జనోత్సవం అట్టహాసంగా కొనసాగింది. 11 రోజుల పాటు పూజలందుకున్న వినాయకుడిని వెళ్లి రావయ్య వినాయక అంటూ సాగనంపి నిమజ్జనం చేశారు. జిల్లా కేంద్రంలో వినాయక బావి వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. సార్వజనిక్ గణేశ్ మండలి ఆధ్వర్యంలో గణపతి రథాన్ని మండలి అధ్యక్షులు బంటు గణేశ్ జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు కలెక్టర్, సీపీ, ఎమ్మెల్యేలు తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. కాగా అధికారుల సూచనల మేరకు 8 ఫీట్ల కంటే ఎక్కువ ఎత్తున్న విగ్రహాలను ఉమ్మెడకు తరలించారు. అంతకంటే తక్కువ ఉన్న విగ్రహాలను బాసర గోదావరిలో నిమజ్జనం చేశారు. కాగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు.

సార్వజనిక్ గణేశ్ మండలి రథ శోభయాత్ర పురస్కరించుకుని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, మున్సిపల్ కమిషనర్ మకరంద్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో దుబ్బ ప్రాంతంలోని సార్వజనిక్ గణేష్ మండలి వద్దకు చేరుకుని పూజలు చేశారు. రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార ఫెడరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, ఆర్డీఓ రాజేంద్రకుమార్ తదితరులు సైతం కలెక్టర్‌తో కలిసి పూజల్లో పాల్గొన్నారు. అక్కడే గల బాలగంగాధర్ తిలక్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు ర్పించారు. అనంతరం సార్వజనిక్ గణేష్ మండలి అధ్యక్షుడు బంటు గణేష్ జెండా ఊపి శోభాయాత్ర రథాన్ని ప్రారంభించారు. రథ శోభయాత్ర దుబ్బా నుంచి గంజ్, గాంధీ చౌక్, పవన్ థియేటర్ చౌరస్తా మీదుగా గాజుల్ పేట్, పెద్దబజార్ నుంచి గోల్‌హనుమాన్ వరకు చేరుకుంది. తదనంతరం పులాంగ్ మీదుగా వినాయక్‌నగర్‌లోని వినాయకుల బావి వరకు చేరుకుంది.

కాగా వినాయకుల బావి వద్ద గణేశ్ నిమజ్జనోత్సవం సందడిగా సాగింది. మధ్యాహ్నం నుంచే వినాయకుల ప్రతిమలను తీసుకొచ్చి అక్కడేప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనం చేశారు. మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.



సార్వజనిక్ గణేశ్ మండలి ఆధ్వర్యంలో రథోత్సవం.. రథం ముందు ఎడ్లు..



నగరంలో గణేశ్ నిమజ్జన శోభయాత్రను ప్రారంభిస్తున్న కలెక్టర్, సీపీ, అధికారులు తదితరులు



కామారెడ్డిలో తరలుతున్న గణనాథులు



కమాండ్ కంట్రోల్ ద్వారా గణేశ్ నిమజ్జనాన్ని పరిశీలన



ఆర్మూర్‌లో..



కమ్మర్‌పల్లిలో..





నిజామాబాద్ నగరంలో వినాయకుడి విగ్రహాన్ని బావిలో వేస్తున్న మహిళలు.. వెళ్లిరావయ్య అంటు చివరి పూజలు



చిట్టి గణపతులతో చిన్నారులు

రథాన్ని పరిశీలించిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్



గణేష్ శోభాయాత్రకు ఉపయోగించే గణేశ్ నిమజ్జన రథాన్ని దుబ్బ చౌరస్తాలో మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ కిరణ్ కుమార్ పరిశీలించారు. స్వయంగా వాహనాన్ని నడిపి కండిషన్ చెక్ చేశారు. అనంతరం పలు సూచనలు వాహన డ్రైవర్‌తో పాటు సార్వజని గణేష్ మండలి సభ్యులకు తెలియజేశారు.

తెలంగాణ సాయుధ పోరాటంతో

రాచరికం నుంచి ప్రజాస్వామ్యంలోకి

- ఆంక్షలు, వెట్టిచాకిరి నుంచి విముక్తి
- ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన
- ఇందిరమ్మ గ్రామసభల్లో అర్హులను గుర్తించి సంక్షేమ పథకాలు
- ఇరు జిల్లాల్లో ఘనంగా ప్రజాపాలన..
- జాతీయ జెండాలు ఆవిష్కరించిన ఈరవత్రి అనిల్, పటేల్ రమేష్‌రెడ్డి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ/కామారెడ్డి



కామారెడ్డిలో జెండా ఆవిష్కరణ..



అమరవీరుల స్థూపానికి నివాళి



నిజామాబాద్‌లో జెండా ఆవిష్కరించి వందనం చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు పోలీసులు

'అప్పటి వరకు పల్లెల్లో నెలకొన్న వెట్టి చాకిరి, భావవ్యక్తీకరణపై ఆంక్షలు, మాతృభాషా అణిచివేత నిరంకుశ ధోరణులు తెలంగాణ సాయుధ పోరాటం ఫలితంగా తొలగి 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం రాజరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థలోకి మారింది. రాష్ట్రంలో సుస్థిర ప్రజాపాలనతో సంక్షేమాన్ని పంచుతూ, సర్వ మతాలను సమానంగా ఆదరిస్తూ, శాంతిసామరస్యాలకు ప్రతీకగా నిలిచింది. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం దిశగా ఆదర్శవంతమైన పల్లెలు, పట్టణాలతో ప్రభవిల్లుతుంది. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని' రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి, తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు.

ప్రజా పాలన దినోత్సవ వేడుకలు నిజామాబాద్, కామారెడ్డి జిల్లా కేంద్రాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అమరవీరుల స్థూపం వద నివాళులు అర్పించారు. నిజామాబాద్‌లోని కలెక్టరేట్‌లో ఈరవత్రి అనిల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కామారెడ్డిలో పటేల్ రమేష్‌రెడ్డి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

కామారెడ్డిలో పటేల్ రమేశ్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయ హస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచి అమలు చేయడం ప్రారంభించిందన్నారు. ఇందిరమ్మ గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఆడపడుచులు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. మహిళలకు పైసా ఖర్చు లేకుండా రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే సౌలభ్యం ఈ పథకం ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 3.54 కోట్ల మంది మహిళలకు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారని, దీని ద్వారా మహిళలకు 69.98 కోట్లు లబ్ది చేకూరిందని పేర్కొన్నారు. గృహ జ్యోతి కార్యక్రమం కింద 200 యూనిట్లలోపు విద్యుత్తు వినియోగదారులకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 1,56,670 గృహ విద్యుత్ కనెక్షన్లకు జీరో బిల్లు జారీ చేసినట్లు చెప్పారు. ఈ పథకం కింద ఇప్పటి వరకు ప్రభుత్వం నాలుకోట్ల 84 లక్షల రూపాయల రాయితీని అందజేసిందని పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 1,43,899 మంది వినియోగదారులకు 2 లక్షల 97 వేల 121 గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం 8 కోట్ల 56 లక్షల రూపాయల రాయితీని అందించిందని చెప్పారు. రైతులకు పంట రుణాల మాఫీ 2024 పథకాన్ని ప్రభుత్వం అమలు చేసిందని పేర్కొన్నారు.

కామారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు 91 వేల 259 మంది రైతుల ఖాతాలలో 646 కోట్ల 47 లక్షల రూపాయలు జమ చేసినట్లు తెలిపారు. 24 గంటల పాటు ఉచిత కరెంటు జిల్లాలో 1,09,436 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు 24 గంటల పాటు నిరంతర ఉచిత విద్యుత్తును సరపర చేస్తున్నట్లు చెప్పారు. విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేయడానికి నిరంతర సరఫరా గురించి 25 కెవిఎ మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఐదు లక్షల వరకు ఉన్న వైద్య ఖర్చుల పరిమితిని, 10 లక్షల రూపాయల వరకు తమ ప్రభుత్వం పెంచిందన్నారు. అదనంగా ఆరోగ్యశ్రీ పరిధిలో 163 వ్యాధుల చికిత్సలను చేర్చి మొత్తం 1,672 వ్యాధుల చికిత్సలను అందిస్తే పేద ప్రజల ఆరోగ్య సమస్యలకు పరిష్కార మార్గం చూపినట్లు అయిందన్నారు. ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 3500 చొప్పున రాష్ట్రంలో ఈ ఆర్థిక సంవత్సరంలో నాలుగు లక్షల 50 వేల ఇల్లు నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. రైతులకు పంటల బీమా పథకం వర్తింప చేయడానికి ఈ సంవత్సరం నుంచి ఫసల్ బీమా యోజన పథకంలో చేర్చాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ పథకం కింద రైతుల తరపున బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. వ్యవసాయ, రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల కోసం ప్రతి నియోజకవర్గంలో ఒకే ఆవరణలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ లను నిర్మించనున్నట్లు తెలిపారు. జిల్లా అభివృద్ధిలో భాగస్వాములైన ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, విలేకరులకు, ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించుటకు వీరందరూ సహకరిస్తారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ సింధు శర్మ, అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, డీఎఫ్ఓ నిఖిత, మున్సిపల్ చైర్ పర్సన్ ఇందూ ప్రియ, అధికారులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

టీచర్ కొట్టడంతో పగిలిన విద్యార్థి తల

- బోధన్‌లోని ప్రజ్ఞ హైస్కూల్ లో ఘటన
- రెండు రోజుల తర్వాత పేరెంట్స్ కు సమాచారం
- పాఠశాల నిర్వహణ లోపభూయిష్టం
- ఘటనపై నోటీసు అందించిన ఎంఈఓ

నవతెలంగాణ-బోధన్



ప్రజ్ఞ హైస్కూల్

బోధన్ పట్టణ శివారులో గల ప్రజ్ఞ హైస్కూల్ పాఠశాల నిర్వహణ గాడి తప్పింది. పాఠశాల యాజమాన్యం పాఠశాల నిర్వహణను పట్టించుకోకుండా తన సమీప బంధువులకు నిర్వహణ బాధ్యతలు అప్పగించారు. దాంతో విద్యాశాఖపై ఎలాంటి అనుభవం పరిజ్ఞానం లేని వ్యక్తుల చేతిలో పాఠశాల నిర్వహణ ఉండడంతో టీచర్లు ఇష్టరీతిన వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దాని ఫలితంగా గత శుక్రవారం నాల్గవ తరగతి చదువుతున్న నవీపేట్ కు చెందిన విద్యార్థికి టీచర్ తలపై కొట్టడంతో తల పగిలి తీవ్ర గాయమయింది. దాంతో పాఠశాల నిర్వాహకులు భయపడి బోధన్ లోని ఓ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. చికిత్సలో భాగంగా విద్యార్థి తలపై 3 కుట్లు పడినట్లు పాఠశాల నిర్వాహకులు రాకేష్ తెలిపారు. అయితే టీచర్ దెబ్బకు తల పగిలిన సమయంలో విద్యార్థి తల్లికి అదే రోజు సమాచారం అందించవలసిన నిర్వాహకులు మూడు రోజుల తర్వాత అనగా ఆదివారం సమాచారమిచ్చారు. విద్యార్థికి తండ్రి లేకపోవడం వలన తల్లి ఉపాధికోసం హైదరాబాద్ లో పని చేస్తు కొడుకును చదివిస్తుంది. తన కుమారుడికి మంచి చదువు చెప్తారని భావిస్తే తల పగిలేలా కొట్టడంపై ఆమె ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థి తల పగిలేలా కొట్టిన టీచర్ ను విధుల నుంచి తొలగించామని పాఠశాల ఇంచార్జి రాకేష్ తెలిపారు. విద్యార్థి తల పగిలేల కొట్టిన పాఠశాల గుర్తింపును రద్దుచేసి నిర్వాహకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం విద్యార్థులను కొట్టడం గాని హింసించడం గాని చేయరాదని నిబంధన. కాని ఈ పాఠశాల విద్యాహక్కు చట్టం నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టరీతిన విద్యార్థి తల పగిలేలా కొట్టడం వారి పనితీరుకు నిదర్శనంగా మారింది.

ఘటనపై నోటీసు పంపాం : ఎంఈఓ నాగనాథ్,బోధన్.

ప్రజ్ఞ పాఠశాలలో జరిగిన ఘటనలో పాఠశాల నిర్వాహకులకు నోటీసు అందించామని ఎంఈఓ నాగనాథ్ తెలిపారు. నోటీసుకు వారు పంపిన సమాధానాన్ని జిల్లా విద్యాశాఖాధికారికి పంపినట్లు ఎంఈఓ తెలిపారు.డీఈవో ఆదేశాల మేరకు చర్యలు చేపడతామన్నారు.

రుణాలు పంపిణీ

నవతెలంగాణ-మోర్తాడ్

మండల కేంద్రంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో రుణమాఫీ పొందిన లబ్దిదారులకు నూతన రుణాలను పంపిణీ చేస్తున్నట్లు సహకార సంఘం చైర్మన్ అశోక్‌రెడ్డి మంగళవారం తెలిపారు. సహకార సంఘం పరిధిలోని రైతు లబ్దిదారులు ఇటీవల రుణమాఫీ పొందిన రైతులందరికీ నూతన రుణాలను అందిస్తున్నట్టు తెలిపారు.


రుణాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని లబ్దిపొందాలని అన్నారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ భూమన్న, లక్ష్మణ్, మైపాల్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి యోగా పోటీలకు విజయ్ విద్యార్థి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి 11వ యోగా ఛాంపియన్ షిప్-2024 పోటీలు రంగారెడ్డి జిల్లా, సరూర్ నగర్‌లో ఈ నెల 14, 15వ తేదీలలో నిర్వహించారు. వయోపరిమితుల వారీగా నిర్వహించిన ఈ పోటీలలో రాష్ట్రంలోని వివిధ



జిల్లాలకు చెందిన సాధకులు పాల్గొన్నారు. ఈ పోటీలలో విజయ్ హైస్కూల్లో 4వ తరగతి చదివే ఎమ్.అన్షుల్ 8 నుండి 10 సంవత్సరాల వయసు గల బాలుర విభాగంలో పాల్గొని బంగారు పతకాన్ని సాధించి, అక్టోబర్ 24 నుండి 28 వరకు హిమాచల్ ప్రదేశ్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా హిమాచల్ ప్రదేశ్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన ఎమ్.అన్షుల్‌ను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు.

వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని దేశాభివృద్ధికి దోహదపడాలి

- అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్
- ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి

నవతెలంగాణ-విలేకరుల బృందం

నిజామాబాద్ సిటీ : వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని దేశాభివృద్ధికి దోహదపడాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రభుత్వ పరంగా విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించారు. అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి, విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికుల వృత్తి నైపుణ్యం పెంపొందించడంతో పాటు, వారికి ఉపాధి కల్పించి ఆర్థిక చేయూత అందించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భారత దేశ పారిశ్రామిక రంగ ప్రగతికి తార్కాణం విశ్వకర్మ అని కొనియాడారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం శ్రీ విరాట్ విశ్వ కర్మ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం శ్రీ విరాట్ విశ్వకర్మ పథకాన్ని దేశవ్యాప్తంగా ప్రారంభించిందని గుర్తుచేశారు. అర్హులైన అన్ని కులవృత్తులు, చేతి వృత్తులు చేసుకునే ప్రతి ఒక్కరికీ ఈ పథకం ద్వారా లబ్ది పొందవచ్చని సూచించారు. ఈ పథకం ద్వారా కార్మికులకు ఉపాధి కల్పించడంతో పాటు, వారి వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించి ఆర్థిక పరిపుష్టి సాధించేలా చేయూతను అందించనున్నట్టు వివరించారు. కాగా.. ప్రభుత్వం విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహెూత్సవ కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించడం ఎంతో హర్షణీయమని వక్తలు అన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ఆయా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ జయంతి పురస్కరించుకొని మదనపల్లి గ్రామంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించారు. ఇందులో పిల్లలు, వారి తల్లిదండ్రులు,


నిజామాబాద్ సిటీ : విశ్వకర్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం


మాక్లూర్‌లో..

సంఘం నాయకులు సోక్కుల గంగాధర్, సుంకం సద్గుణచారి, జామలగిరి నరేష్, గడ్డం శ్రీధర్, గడ్డం విజయ్, గడ్డం శ్రీను గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే..

ఓల్డ్ గంజ్‌లో భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వకర్మ జయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మొదట స్వర్ణకారుల పథకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిజెపి కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలను అక్కున చేర్చుకున్న పార్టీ కేవలం బిజెపి అని అన్నారు. చేతివృత్తుల వారికి చేయూతగా నరేంద్రమోడీ కేంద్రప్రభుత్వం విశ్వకర్మయోజన పథకాన్ని తెచ్చే అన్ని వర్గాల చేతివృత్తుల వారిని ప్రోత్సాహిస్తున్నట్టు తెలిపారు. చేతివృత్తుల వారికి నైపుణ్యత, ఉచిత శిక్షణ, 500 రోజువారీ ఉపకారవేతనం, ఎటువంటి గ్యారంటీ లేకుండా బ్యాంకు నుండి రుణాలు అందిస్తూ అన్ని వర్గాల చేతివృత్తుల వారిని, కులవృత్తులను ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మజ్దూర్ సంఘ్ నాయకులు, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో..

ఏర్గట్ల :మండల కేంద్రంలోని విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ.. సృష్టికి మూలమైన విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు సజ్జనపు రవి, సభ్యులు చిరంజీవి, వెంకటేష్, రమేష్, బ్రహ్మయ్య, రత్నయ్య, నరసింహచారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి

మాక్లూర్ :మండల కేంద్రంలోనీ బ్రహ్మంగారి ఆలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలను విశ్వబ్రాహ్మణులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్మరి, వడ్ల, స్వర్ణకార, శిల్ప, కంచరి వంటి వివిధ వృత్తులను సృష్టించి సమాజానికి అవసరమైన వస్తువులను తయారు చేసుకునేందుకు ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. అలాగే విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ చారి, శేఖర్ చారి, ప్రవీణ్ చారి, అవినాష్ చారి, పవన్ చారి, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోటోరావాలి

ఆర్మూర్ :పట్టణంతో పాటు వివిధ గ్రామాలలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సిద్దులగుట్ట దగ్గర గల సంఘ భవనంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని పిప్రి గ్రామంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా పెద్ద సంఖ్యలో సంఘ సభ్యులు పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మంచిర్యాల శీను, కె.సామి, ఆలయ కమిటీ అధ్యక్షులు సుంకం భూషణ్, కత్రాజ్ రమణాచారి, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్ : ముప్కాల్ విశ్వ బ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం 'విశ్వకర్మ జయంతి'ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ప్రతి సంవత్సరం విశ్వకర్మ జయంతి వేడుకల్ని నిర్వహిస్తున్నట్లు సంఘ పెద్దలు అన్నారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు ఓజా గంగాధర్, రాజేందర్, తాడూరి గంగాధర్, నవీన్ చారి, కుశలుడు, జె.గంగాధర్, మహేష్, బద్రి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరుల విగ్రహాలను ట్యాంక్ బండ్‌పై నెలకొల్పాలి

- సిపిఐ మండల కార్యదర్శి విటల్ గౌడ్


జెండావందనం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-కోటగిరి

తెలంగాణ సాయిధ రైతాంగ పోరాట వీరుల విగ్రహాలను ట్యాంక్ బండ్‌పై నెలకొల్పాలని సిపిఐ మండల కార్యదర్శి విటల్ గౌడ్ డిమాండ్ చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో కోటగిరి మండల కేంద్రంలో జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు. నాటి హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడానికి భూమికోసం, భుక్తి కోసం, మాతృభూమి విముక్తి కోసం జరిగిన పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ప్రాణతాగం చేశారని, వారి త్యాగ ఫలితమే వెట్టి చాకిరి విముక్తి, 10 లక్షల భూ పంపిణీ జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు నల్లగంగాధర్, బుడాల రాములు తదితరులు పాల్గొన్నారు.

నాటుదాం ఒక మొక్క.. అమ్మ పేరు మీద


మొక్కను నాటుతున్న పలువురు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్, కమ్మర్‌పల్లి గ్రామాల్లోని నర్సరీలో మంగళవారం నాటుదాం ఒక చెట్టు.. అమ్మ పేరు మీద కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కమ్మర్‌పల్లి నర్సరీలో ఎంపీడీవో చింత రాజా శ్రీనివాస్, బషీరాబాద్ నర్సరీలో ప్రత్యేక అధికారి బి.చంద్రశేఖర్ చేతుల మీదుగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు నాటుదాం ఒక చెట్టు... అమ్మ పేరు మీద కార్యక్రమంలో భాగస్వాములై తప్పనిసరిగా మొక్కలు నాటాలన్నారు.నాటిన మొక్కలను అమ్మపై చూపించే ప్రేమ లాగా.. మొక్కలను కూడా ప్రేమతో పెంచాలన్నారు. మనం నాటి పెంచే మొక్కలు భవిష్యత్తు తరాలకు ప్రాణవాయువు అందిస్తాయి అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. కార్యక్రమంలో కమ్మర్ పల్లిలో ఈజీఎస్ ఏపీవో విద్యానంద్, టెక్నికల్ అసిస్టెంట్ రమ, బషీరాబాద్ లో గ్రామ పంచాయతీ కార్యదర్శి బి. శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సక్కారం అశోక్, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ మారుతీ, సీనియర్ మేట్ రాజు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎమ్ అరుణ, ఆశ వర్కర్లు, నాయకులు, విశ్వ బ్రాహ్మణ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

'ప్రవాసి ప్రజావాణి' కౌంటర్‌ను గల్ఫ్ కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్ గౌడ్


మాట్లాడుతున్న నవీన్‌గౌడ్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

"ప్రవాసి ప్రజావాణి" కౌంటర్‌ను గల్ఫ్ కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గల్ఫ్ కార్మికుల కొరకు ప్రత్యేక ఎక్స్ గ్రేషియా క్రింద ప్రమాదవశత్తు గల్ఫ్‌లో మరణించినట్లయితే 5 లక్షల రూపాయలు ఇవ్వాలనే ప్రాతిపాదనను ముఖ్యమంత్రికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పలుమార్లు కలిసి సీఎం దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి డెలిగేట్ సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, ఎల్ఐసి గంగాధర్, లారి గంగారెడ్డి, ధన్ల రాజన్న, రాజేందర్ రెడ్డి, వీరేందర్, షరీఫ్, రథన్ తదితరులు పాల్గొన్నారు.

చిన్ననాటి మిత్రునికి ఆపన్న హస్తం

నవతెలంగాణ-నందిపేట్

ఆపదలో ఉన్న చిన్ననాటి మిత్రుడికి ఆర్థిక సహాయం చేసి తమ ప్రేమను చాటుకున్నారు స్నేహితులు. మండలంలోని వెల్మల్ గ్రామానికి చెందిన అవుసలి నవీన్


ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో విషయం తెలుసుకున్న చిన్ననాటి మిత్రులు (1999-2000) బ్యాచ్ విద్యార్థులందరూ కలిసి రూ.45,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎవరైనా తమ బ్యాచ్‌కు సంబంధించి బాధపడినా.. గ్రామంలో ఎవరైనా అనారోగ్యంతో బాధపడుతున్నా తమకు తోచిన సాయం చేస్తామన్నారు. గతంలో అనేక మందిని ఆపదలో ఆదుకున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్రులు కె.జి.సురేష్, చిలుక భూమేష్, నాగ గంగాధర్, సదుల భూమేష్, తిమ్మడి మురళి, నల్లన్న, దాసు, సత్యం, గాదారి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 17 ముమ్మాటికీ విద్రోహ దినమే

- ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

సెప్టెంబర్ 17వ తేదీ ముమ్మాటికి విద్రోహ దినమేనని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య అన్నారు. సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎన్ఆర్ భవన్‌లో సీనియర్ నాయకులు జెల్ల మురళి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హాజరైన వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ నాటి నిజం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రజాకార్ల దోపిడీ దౌర్జన్యాలను ప్రతిఘటిస్తు దొరల, భూస్వాముల దోపిడిని వ్యతిరేకిస్తూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగిందని అన్నారు. ఆనాటి రైతాంగ పోరాటంలో రజాకర్ల, జమీందార్ల, దొరల, భూస్వాముల ఆగడాలను అరికట్టి వారి వద్ద భూములను గుంజుకొని గుంజుకొని తెలంగాణలో 10 లక్షల ఎకరాల భూములను ప్రజలకు పంచిన చరిత్ర ఆనాటి పోరాటంలో ఉందన్నారు. మూడు వేల


మాట్లాడుతున్న వేల్పూర్ భూమయ్య

గ్రామాలలో ఎర్రజెండాలు ఎగురవేసి గ్రామ రాజ్యాలు ఏర్పాటు చేసుకున్న సందర్భంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలోని నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ సైన్యాలు నిజామును లొంగదీసుకునేందుకు వచ్చుమని చెప్పి ప్రజా పోరాటం మీద అత్యంత క్రూరమైన దాడి జరిపిందని వారు అన్నారు. 4 వేల మంది ప్రజలను, నాయకులను చంపిన చరిత్ర పటేల్ సైనికులకు ఉందని అన్నారు. ప్రపంచంలోనే సువర్ణ అక్షరాలతో లిఖించుకున్న పోరాటాన్ని రక్తపుటేరులో ముంచి ప్రజా పోరును అణచివేసిన నాటి ప్రభుత్వ విద్రోహ దినమనకుండా మరేమీ అవుతుందని భూమయ్య అన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు విమోచన, విలీనం అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతూ చరిత్రను తప్పుదోవ పట్టిస్తున్నారని వారన్నారు. జాతీయ ఉద్యమంలో ఎలాంటి పాత్రలేని బిజెపి, ఆర్ఎస్ఎస్ వారు పని కట్టుకొని విమోచనం అంటూ తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. ఈనాటికి దేశ వనరులను, భూములను మోదీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు ఆదాని అంబానీలకు కట్టబెట్టాలని చూస్తుందన్నారు. మోడీ ప్రజా రైతు వ్యతిరేక చర్యలు విధానాలను నాటి తెలంగాణ పోరాట స్ఫూర్తితో రైతంగా ఉద్యమాలు వస్తున్నాయని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జెల్ల మురళి, న్యూడెమోక్రసీ నాయకులు కృష్ణ గౌడ్, ఏఐకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి మొద్దు సుప్రియ, గంగాధర్, రాజు, రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

పోస్ట్-వైరల్ రుమాటిజం పట్ల అప్రమత్తంగా ఉండాలి

- డాక్టర్ జి. గ్రీష్మ



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పోస్ట్-వైరల్ రుమాటిజం (విషజ్వరాలు) పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కన్సల్టెంట్ రుమటాలజిస్ట్, నిజామాబాద్ రుమటాలజీ అండ్ ఆర్థరైటిస్ సెంటర్ డాక్టర్ జి.గ్రీష్మ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా వర్షకాలంలో చికెన్‌గున్యా, డెంగ్యూ లాంటి వ్యాధులు విజృంభిస్తున్నాయని, జ్వరం తగ్గిన తర్వాత చాలా మందికి కీళ్ల నొప్పులు వస్తుండడం చూస్తున్నామని, దీన్నే పోస్ట్ వైరల్ రుమాటిజం అంటారని పేర్కొన్నారు. వయసుతో సంబంధం లేకుండా అందరిలో ఈ సమస్య రావచ్చన్నారు. దీంట్లో ముఖ్యంగా మోకాలు, చీలమండ నొప్పి, వాపులు ఉంటాయన్నారు. 15-20 శాతం మందిలో వెనెముక్కకి కూడా వాపు రావచ్చని (స్పాండిలో ఆర్థరైటిస్), ఇది 3 నెలల దాక ఉండొచ్చని అన్నారు. 10శాతం మందిలో ఒక సంవత్సరం దాకా ఈ నొప్పులు ఉండోచ్చన్నారు. కొంత మందిలో ఇది రుమటాయిడ్ ఆర్థరైటిస్‌కి కూడా దారితీస్తోందన్నారు. ఈ సమస్య కోసం డిఎంఎఆర్డీలు, బయోలాజికల్ అనే కొత్త మందులు వచ్చాయని, సరైన సమయంలో సరైన మందులు ఒక రుమటాలజిస్ట్ పర్యవేక్షణలో తీసుకుంటే ఈ పోస్ట్-వైరల్ రుమాటిజం నుండి విముక్తి పొందవచ్చని నిజామాబాద్ రుమటాలజీ అండ్ ఆర్థరైటిస్ సెంటర్ డాక్టర్ జి.గ్రీష్మ తెలిపారు.

విలీనం చేసిన త్యాగదనుల చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

హైదరాబాద్ సంస్థానాన్ని 1948 సెప్టెంబర్ 17న భారతదేశంలో విలీనం చేసిన త్యాగదనుల చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం వద్ద జాతీయ జెండాను సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ ఎగురవేశారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సిపిఐ నగర కార్యదర్శి వై.ఓమయ్య మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న నాటి హైదరాబాద్ సంస్థానంను నిజాం పాలకులు తెలంగాణ రైతాంగ సాయుధ తిరుగుబాటుకు తలవంచి ఇండియన్ యూనియన్‌లో విలీనం చేశారని తెలిపారు. మహారాష్ట్రలోని 5 జిల్లాలు, కర్ణాటకలోని 3 జిల్లాలు, తెలంగాణలోని 8 జిల్లాలు నైజాంపాలన నుండి భూమికోసం, భుక్తి కోసం, మాతృభూమి విముక్తి కోసం సాగించిన మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ తిరుగుబాటు ఆనాడు మక్దూం మహిముద్దీన్, రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి ఇచ్చిన పిలుపులో భాగంగా గ్రామ, గ్రామాన ప్రజలు తిరుగుబాటు చేసి నైజాం పాలకుల భూస్వాముల రజాకార్ల అరాచకాన్ని దొరలదోపిడీ అణిచివేతను పారదోలి హైదరాబాద్ సంస్థానంను భారతదేశంలో కాలపడానికి 4500 మంది తమ ప్రాణాలను బలిదానంచేశారని వివరించారు. దొరల భూస్వాముల, నైజాంపాలకుల భూములను 10 లక్షల ఎకరాలను పేదలకు పంచి 3000 గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలను నిర్మించి, ఎర్రజెండాలు ఎగురవేసి తెలంగాణ ప్రజలకు రాజరిక పాలన నుండి విముక్తి చేసిన భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 11 నుండి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ తిరుగుబాటు వారోత్సవాలను నిర్వహిస్తున్నట్టు వివరించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట విలీన దినాన్ని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడాన్ని స్వాగతిస్తూనే నాటి తెలంగాణ పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని తెలంగాణ అమరవీరుల విగ్రహాలను ట్యాంక్ బండ్‌పై నెలకొల్పాలని కోరారు. సిపిఐ జిల్లా నాయకులు పి.రంజిత్, పి.ముత్యాలు, బొంబాయి గంగారం, హనుమాన్లు, సురేష్, ఆలీ ఇమ్రాన్, దేవేందర్, సాయినాథ్ పాల్గొన్నారు.

అన్నదానం, పండ్లు పంపిణీ


అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా సేవ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఇందూర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం, పండ్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, అన్నదాన కార్యక్రమం నిర్వహించి, గర్భిణులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. భారతమాత ముద్దుబిడ్డ మూడోసారి భారతదేశ ప్రధానిగా సేవలాందిస్తున్న నరేంద్రమోదీ నేడు ప్రపంచ స్థాయి నాయకునిగా ఎదగడం భారతీయులంతా గర్వించదగ్గ విషయం అని అన్నారు. ఆ మహనీయుని జన్మదినం సందర్భంగా భారతీయ జనతా పార్టీ సేవ పక్వాడ కార్యక్రమాలు దేశమంతట నిర్వహిస్తుందని వివరించారు. ఇందూర్ జిల్లాలో మొదటి రోజు జిల్లా పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం, ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం, పండ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించినట్టు వివరించారు. భారతదేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టాలనే సంకల్పంతో, భారతదేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న నరేంద్రమోడీ జన్మదినానికి జిల్లా వ్యాప్తంగా సేవకార్యక్రమాలు నిర్వహించి నరేంద్రమోడీకి బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నాగోల్ల లక్ష్మీనారాయణ, బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ న్యాలం రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

- 8 మంది అరెస్ట్, రూ.21,350 స్వాధీనం చేసుకున్న పోలీసులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని నాల్గవ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లమ్మగుట్టలో కొందరు పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారంతో నిజామాబాద్ నగర సిఐ నరహరి, నాల్గవ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాటాడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్దనుంచి రూ.21,350 నగదు, సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో స్థానిక కార్పొరేటర్ సోదరుడితో పాటు బీజేపీ మండల అధ్యక్షుడితో పాటు ఇతరులు ఉన్నట్టు తెలిసింది.

అశోకటౌన్‌షిప్‌లో 72 వేలకు లడ్డు వేలం

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

కంఠేశ్వర్ బైపాస్‌రోడ్‌లోని అశోక టౌన్ షిప్‌లో వినాయకుడి లడ్డు వేలం పాటను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ గార్డెన్స్ అధినేత శ్రీనివాస్ రెడ్డి రూ.72 వేలకు దక్కించుకున్నారు. కమిటీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి సెక్రెటరీ కిరణ్, ట్రెజరర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదానం

నవతెలంగాణ-కామారెడ్డి

దేశ ప్రధాని నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ లో బీజేవైఎం ఆధ్వర్యంలో రక్త దానం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార మాట్లాడుతూ నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు 15 రోజుల పాటు పక్షోత్సవాలు నిర్వహించనున్నమని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిలు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నంది వేణు, నాయకులు భరత్ తదితరులు పాల్గొన్నారు.


రక్తదానం చేస్తున్న బీజేపీ నాయకులు

ఎస్ఐని సన్మానించిన సిఐటీయు నాయకులు

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ పోలీస్ స్టేషన్‌కు నూతనంగా వచ్చిన ఎస్సై. విజయ్ కొండను మంగళవారం సీఐటీయూ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సురేష్ గొండ ఎస్ఐని శాలువతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట పలువురు నాయకులున్నారు. పాల్గొన్నారు.


ఎస్ఐని సన్మానిస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాపాలన దినోత్సవ సంబరాలు


కామారెడ్డి: జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండాను ఎగరవేసిన నాయకులు


నిజాంసాగర్‌లో..


పిట్లంలో..

కార్యాలయాల్లో జాతీయ జెండా రెపరెపలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

మద్నూర్ : రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ కార్యాలయాలు జాతీయ పతాకాన్ని అధికారులు ఆవిష్కరించారు. మద్నూర్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ ఎమ్‌డీ ముజీబ్ ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి బాన్సువాడ డిఎల్పిఓ నాగరాజ్ ఈ విధంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ పతాకాలను ఆవిష్కరించి ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం వద్ద..

కామారెడ్డి: తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను డిసిసి అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించరు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనే శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కారంగుల అశోక్ రెడ్డి, గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు చాట్ల రాజేశ్వర్, పాత శివకృష్ణమూర్తి, కన్నయ్య, పాక రవి ప్రసాద్, మాజీ కౌన్సిలర్లు కైలాస లక్ష్మణరావు, జొన్నల నర్సింలు, సారంపల్లి రవి, సత్యం, లక్క పతిని గంగాధర్, చింతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..

కామారెడ్డి: తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. తెలంగాణ సాయుధ పోరాట వీరుల కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రజా పాలన

నిజాంసాగర్: మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా ప్రజా పాలన కార్యక్రమాన్ని జాతీయ జెండా ఆవిష్కరించి నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మల్లూరు గ్రామ అధ్యక్షులు ఒంటరి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. 1948 సెప్టెంబర్ 17న నిజం ప్రభుత్వం నుండి తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో కలిసిందని ఆయన అన్నారు. కార్యక్రమంలో పెద్ది హనుమాన్లు, బుడిమే శ్రీనివాస్, తుకారం, బింగి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పిట్లం: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పాఠశాలల్లో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వేణుగోపాల్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి వామన్ రావు , పోలీస్ స్టేషన్ లో ఎస్సై రాజు , స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ కమలాకర్ పథకావిష్కరణ చేశారు. ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు , ప్రజా ప్రతినిధులు , ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

మండలంలో ప్రజా పాలన దినోత్సవం

రామారెడ్డి: తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సువర్ణ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో తిరుపతిరెడ్డి, స్థానిక పోలీస్ స్టేషన్లో ఏ ఎస్ ఐ రవీందర్, ఆయా గ్రామపంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు, ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండాను ఆవిష్కరించారు.

ఘనంగా ప్రజాపాలన

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సంతోష్ నాయక్,మైనార్టీ అధ్యక్షులు గఫర్,శంకర్, మహిళా నాయకురాలు అరుణ, మహేశ్వరి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

అదే విధంగా పట్టణ కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో ఎల్లారెడ్డి ఆర్ డి ఓ మన్నే ప్రభాకర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మహేందర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. డి.ఎస్.పి కార్యాలయంలో డిఎస్పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు.

గాంధారి: గాంధారి తహసీల్దార్ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయంతో పాటు జీపీ తదితర కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్ రెడ్డి, ఎంపీడీవో రాజేశ్వర్ ,గాంధారి పంచాయతీ కార్యదర్శి నాగరాజు నాయకులు తూర్పు రాజు, పరమేష్, ఆకుల లక్ష్మన్, సంగని బాలయ్య, సంగని బాబా తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్ : మండలం లోని ప్రతి గ్రామంలో ప్రజాపాలన సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యాలయంలో తహశీల్దార్ గంగాప్రాసాద్, కళాశాలలో ప్రిన్సిపాల్ పాఠశాలలో ప్రదానోపాద్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ: మండల తహసీల్దార్ కార్యాలయంలో సంజయ్ రావు, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎంపిడివో ప్రవీణ్ కుమార్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ఆంజనేయులు, ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయలలో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో జాతీయ పతాకా విష్కరణచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తీర్మాల్ గౌడ్, మాజీ ఎంపీపీ శారదా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అనంత రెడ్డి,మాజీ సర్పంచ్ అంజలి శ్రీనివాస్,నాయకులు నర్సరెడ్డి,మధు, డిప్యూటీ తహసీల్దార్ రేఖ, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.


ఎల్లారెడ్డిలో..


రామారెడ్డిలో..


మద్నూర్‌లో..

ఉత్తమ ఉపాధ్యాయుడికి అభినందన


ప్రశంసాపత్రం అందజేస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వంచే రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం పొందిన విజయగిరి రామకృష్ణను పలువురు ప్రజా పాలన దినోత్సవంలో ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. కామారెడ్డి జిల్లా చిన్న మల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న గణిత శాస్త్ర ఉపాధ్యాయులు, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వంచే రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం పొందిన విజయగిరి రామకృష్ణ ను ప్రజాపాలన దినోత్సవం కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథి తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి , కలెక్టర్ ఆశిష్ సన్వాన్ , అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి , ఎస్పీ సింధు శర్మ , కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి ఇందుప్రియ , జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ రాజు, డి ఎఫ్ ఓ నికిత తదితరులు శాలువా కప్పి, మెమొంటోలతో సత్కరించారు. మీరు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభినందించారు.

మొక్కలు నాటిన అధికారులు


మొక్కలు నాటుతున్న అధికారులు

నవతెలంగాణ-మద్నూర్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఈనెల 17 సెప్టెంబర్ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో స్వచ్ఛతాహి సేవ పక్షోత్సవాలు స్వభావ స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించ తలపెట్టినట్టు అధికారులు తెలిపారు. మంగళవారం మద్నూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటి ఈ కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి నాగరాజ్ మండల అభివృద్ధి అధికారి రాణి ఉపాధి హామీ ప్రోగ్రాం అధికారి పద్మ మద్నూర్ జీపి సెక్రెటరీ సందీప్ కుమార్ తదితరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ 15 రోజులపాటు నిర్వహించే స్వచ్ఛతాహి సేవ పక్షోత్సవాలు ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

విద్యుత్ ఆర్టిజన్లను రెగ్యూలర్ చేయాలి


నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న ఆర్టిజన్‌లు

నవతెలంగాణ-బీబీపేట్(కామారెడ్డి)

విద్యుత్ ఆర్టిజన్‌లను (విద్యుత్ సబ్‌స్టేషన్ ఆపరేటర్లను) రెగ్యులరైజ్ చేయాలని ఆర్టిజన్ జాక్ జిల్లా సీనియర్ అడ్వైజర్ నాంపల్లి డిమాండ్ చేశారు. బిబిపేట్ మండల కేంద్రంలో విద్యుత్తు ఆర్టిజన్ కన్వర్షన్ జాక్ సభ్యులు మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు గత 15-20 సంవత్సరాల నుంచి దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇక మీరు విద్యుత్ సబ్‌స్టేషన్ ఆపరేటర్లు కాదని విద్యుత్ ఆర్టిజన్లుగా గుర్తిస్తున్నామని మాయమాటలు చెప్పి మమ్మల్ని పర్మినెంట్ చేయకుండా మోసం చేసిందని అన్నారు. ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన ఆర్టిజన్ల జీవితాలు మాత్రం మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 15 సంవత్సరాల నుంచి అర్ధాకలితో అలమటిస్తున్నామని అన్నారు. ఇక తమకు చావో, రేవో నని, అయితే పర్మినెంట్ చేయాలని లేకపోతే పూర్తిగా తొలగించాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తాము పదవి విరమణ పొందుతే ఎలాంటి బెనిఫిట్స్ లేకుండానే కేవలం పిఎఫ్ డబ్బులు ఇచ్చి మాత్రమే పంపిస్తున్నారు అన్నారు. ఈ సమావేశంలో ఆర్టిజన్స్ బాలేశం ,రాజేందర్ ,బాల నర్సు, రాజు, రామచంద్రం, రఘు, మహేష్, రాము, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్‌గా రాజరెడ్డి

నవతెలంగాణ-సదాశివనగర్



సదాశివనగర్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్‌గా కే రాజరెడ్డి మంగళవారం ప్రిన్సిపాల్ గా బాధ్యత లు స్వీకరించారు. ఆయన బాన్సువాడ లోని కొత్త బాద్ ఆదర్శ పాఠశాల లో పనిచేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ పనిచేసిన 13 మంది ఉపాధ్యాయులు బదిలీ పై వెల్లారు.ఈ పాఠశాల కు బదిలీ పై 13 మంది వచ్చిన ట్లు తెలిపారు

ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్‌గా సంధ్య

నవతెలంగాణ-నిజాంసాగర్



మండలంలోని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ గా సంధ్య మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఆదర్శ పాఠశాలలో ఇటీవల బదిలీలు కాగా పాఠశాలలో విధులు నిర్వహించినటువంటి చంద్రకళ చేగుంటకు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో శంకరంపేట్ లో విధులు నిర్వహిస్తున్న సంధ్య నిజాంసాగర్ ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ గా నియమితులయ్యారు.

సాయుధ పోరాటం, వల్లభాయ్ పటేల్ ధీరత్వంతో నిరంకుశ పాలన నుంచి విముక్తి

నవతెలంగాణ-కామారెడ్డి



భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వతంత్రం వచ్చినప్పటికీ తెలంగాణకు నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి రాలేదని, సాయుధ పోరాటాల అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ ధీరత్వం వల్ల 1948 సెప్టెంబర్ 17న నిరంకుశ పాలన నుంచి విముక్తి కలిగిందని బీజేపీ జిల్లా అధ్యక్షులు అరుణతార అన్నారు. బీజేపీ జిల్లా కార్యాలయం ఎదుట మంగళవారం జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రంజిత్ మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, నాయకులు భరత్, శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి రవీందర్, రమేష్, వెంకట, రఘు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఫిజియోథెరపి క్యాంపు



ఫిజియోథెరపీ చికిత్స చేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

నసురుల్లాబాద్ పట్టణంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో భవిత సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో మంళవారం నసురుల్లాబాద్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఫిజియోథెరపీ క్యాంప్ నిర్వహించారు. దివ్యాంగులకు ఇంటి దగ్గర చేయాల్సిన వ్యాయామాలను డాక్టర్ మనీషా విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. ప్రతి మంగళవారం నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఉచిత ఫిజియోథెరపి క్యాంప్ నిర్వహించబడుతుందని, మండల పరిధిలోని 1-14 సంవత్సరాల వయస్సు గల దివ్యాంగులు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హన్మాండ్లు, ఉపాధ్యాయులు సురేష్, రూప పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బంగారు పతకాలు సాధించిన విద్యార్థులకు అభినందన

నవతెలంగాణ-సదాశివనగర్

కామారెడ్డి డిస్ట్రిక్ట్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీనా ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన క్రీడల్లో జెడ్పిహెచ్ఎస్ ధర్మరావు పేట పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటగా వారిని మంగళవారం అభినందించారు. 16 సంవత్సరాల బాలికల విభాగంలో జావలిన్ త్రో సాత్విక 9వ తరగతి విద్యార్ధిని బంగారు పథకాన్ని గెలుపొందింది. అలాగే 14 సంవత్సరాల బాలికల విభాగంలో త్రితోలన్ ఈవెంట్ అంశంలో ఎస్ భవాని బంగారు పతకం గెలుపొందింది. అలాగే 14 సంవత్సరాల బాలుర త్రితోలన్ (బి)విభాగంలో ఎండి ఆస్కాన్ బంగారు పథకాన్ని గెలుపొందారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వీరు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు.వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు యూసుఫ్ ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రతిరోజు పిల్లలకు ప్రత్యేక శిక్షణ వారి వారి క్రీడాంశాల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తూ జిల్లా ,రాష్ట్ర, జాతీయస్థాయిలో ,గెలుపొందేలాగా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్టు అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం నరేందర్, సదయానంద్, జైపాల్ కృష్ణకర్, చిన్నయ్య, స్వామి, జాస్మిన్ తదితరులు అభినందించారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు


గాంధారిలో

నవతెలంగాణ-విలేకరుల బృందం

దోమకొండ : దోమకొండ మండల కేంద్రంలో విశ్వకర్మ సదారు సంఘం సభ్యుల ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం లో మంగళవారం ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నిర్వహించారు. స్వామివారికి పూజలు నిర్వహించి, విశ్వకర్మ సంఘం సభ్యులు దోమకొండ పట్టణ పురవీధుల్లో బైకు ర్యాలీ నిర్వహించారు. విశ్వకర్మ సంఘం ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు కమ్మరి శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు వడ్ల లింబాద్రి, గౌరవ అధ్యక్షులు వడ్ల రాజయ్య, మనోజ్, కాళిదాస్, మరి భూమయ్య, నరహరి, కమ్మరి రమేష్, అవసుల రమేష్, వెంకట్, సదారు సభ్యులు పాల్గొన్నారు.

కామారెడ్డి: కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం ఆవరణలో మంగళవారం విశ్వకర్మ జయంతి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. శ్రీ విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రమేష్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విశ్వకర్మ చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ సింధు శర్మ అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియా, ఇన్చార్జ్ బీసీ అభివృద్ధి అధికారి చందర్, వసతి గృహాల సంక్షేమ అధికారులు చక్రధర్, నరేష్, సునీత, పవన్ పాల్గొన్నారు.

మద్నూర్ : మండల కేంద్రంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఆ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు పాంచాల్ గోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విశ్వా కర్మలకు అన్ని రంగాల్లో ఆదుకోవాలని ఆయన కోరారు.

సదాశివనగర్ : మండల కేంద్రంలో విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వడ్ల బాల్ రాజు, ప్రధాన కార్యదర్శి రాజ మహేందర్, కోశాధికారి వడ్ల వెంకటేశం, సంఘసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట్: మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి పతకావిష్కరణ నిర్వహించారు. కార్యక్రమంలో కమ్మరి వెంకయ్య చారి, కమ్మరి నగేష్ చారి, వడ్ల సిద్ధిరాములు, వడ్ల సత్యనారాయణ, వడ్ల సాయిలు పాల్గొన్నారు.

విశ్వకర్మ జయంతి వేడుకలు

గాంధారి: గాంధారి మండల కేంద్రంలో బ్రహ్మంగారి గుడిలో విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలను మను మాయ బ్రహ్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.


నాగిరెడ్డిపేట్‌లో..


దోమకొండలో

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
బుధవారం | సెప్టెంబర్ 18, 2024 | www.navatelangana.com

లడ్డు వేలం పాట



నవతెలంగాణ-రెంజల్

మండలంలోని వీరన్నగుట్ట సార్వజనిక గణేష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాటలో మస్కం నాగేష్ అనే వ్యక్తి రూ.11,751కి వేలంపాటలో లడ్డును దక్కించుకున్నారు. హనుమాన్ కాలనీ శ్రీ అభయాంజనేయ స్వామి గణేష్ మండలి లడ్డూను కే.ఆంజనేయులు రూ.14,100కి దక్కించుకున్నారు. రేణుక ఎల్లమ్మ గణేష్ మండలి వద్ద సుంచు బాలకృష్ణ రూ.10,000కి లడ్డూ వేలం పాడారు. శ్రీరామ గణేష్ మండలి మిద్దె శంకర్ గౌడ్ 8,000 వేల రూపాయలకు, బాల గణేష్ మండలి లడ్డును రవి గౌడ్ 7,100 గెలుచుకున్నారు. వీరభద్ర గణేష్ మండలి లడ్డును ఎత్తారి వీరన్న 7,116 రూపాయలకు కైవసం చేసుకున్నాడు. రేణుక ఎల్లమ్మ గణేష్ మండలి విఘ్నేశ్వరుడి నోట్ల దండను చిలుముల నాగేష్ 3000 రూపాయలకు పాడి దక్కించుకున్నారు.

నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన ఏసీపీ

నవతెలంగాణ-బాల్కొండ

గణేష్ నిమజ్జనం సందర్భంగా ఏర్పాట్లను మంగళవారం ఆర్మూర్ ఏసిపి బస్వారెడ్డి సందర్శించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మండల పరిధిలో ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్ఐ బి.నరేష్‌తో కలిసి పరిశీలించారు. గణేష్ నిమజ్జనాన్ని శాంతియుతంగా జరుపుకోవాలని నిర్వాహకులకు సూచించారు.


ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఏసీపీ బస్వారెడ్డి

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడాన్ని స్వాగతిస్తున్నాం



జెండాను ఎగురవేస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రజా పాలనలో తెలంగాణ విమోచన దినోత్సవన్ని అధికారికంగా నిర్వహించడాన్ని తెలుగుదేశం పార్టీ తరపున స్వాగతిస్తున్నామని మాజీ పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యాదగౌడ్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ పార్లమెంటు కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణకు అసలైన స్వాతంత్రం లభించిన రోజుగా సెప్టెంబర్ 17ని ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబిక సత్యనారాయణ, శంకర్ ముదిరాజ్, కోపేది నర్సింలు, బొబ్బ నరసింహ, కల్లెడ గంగాధర్, లవంగా రాజు, మల్లారెడ్డి, రాజేశ్వర్, ఇప్పలపల్లి విష్ణు, బాలాజీ గౌడ్, జాఫర్ సర్ఫరాజ్, రవికుమార్ పటేల్, స్వామి, గోవర్ధన్ గౌడ్, హరీష్ చౌదరి, కోటేశ్వరరావు, రమేష్, గంగసాగర్, రామకృష్ణారెడ్డి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పటేల్‌తోనే తెలంగాణ విముక్తి


జెండావందనం చేస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

భారత ప్రథమ హోమ్ శాఖ మంత్రి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ దూర దృష్టితోనే తెలంగాణ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమై విముక్తి పొందిందని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్ అన్నారు. హైదరాబాద్ సంస్థానం యూనియన్‌లో కలిసిన సెప్టెంబర్ 17 చారిత్రాత్మక దినోత్సవం సందర్భంగా మంగళవారం నిజామాబాద్ జిల్లా కోర్టు చౌరస్తాలో ఆయన జాతీయ జెండాను ఎగురవేసి ప్రసంగించారు. విముక్తి నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా ఉద్యమించిన పోరాట యోధులు చిరస్మరణీయులని ఆయన తెలిపారు. హైదరాబాద్ సంస్థానాన్ని యూనియన్‌లో కలపడానికి పటేల్ ఎనలేని కృషిచేశారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, కార్యదర్శి దొన్పల్ సురేష్, కోశాధికారి దీపక్, న్యాయవాదులు రాజ్ కుమార్ సుబేదార్, మానిక్ రాజు, దయాకర్ గౌడ్, గోపాల్ రెడ్డి, సురేష్, ఆశా నారాయణ, బిట్ల రవి, తదితరులు పాల్గొన్నారు.

విద్య ప్రమాణాలలో నిజామాబాద్ నారాయణ పాఠశాల భేష్

- నారాయణ పాఠశాల ఏజీఎం శివాజీ పాటిల్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ విద్యార్థులకు విద్యాబోధనలో, విద్యా ప్రమాణాలలో 2023-24 విద్యా సంవత్సరంలో నిజామాబాద్ నారాయణ పాఠశాల ముందంజలో నిలిచి ప్రతిభ కనబరిచిందని నారాయణ పాఠశాల ఏజీఎం శివాజీ పాటిల్ మంగళవారం తెలియజేశారు. హైదరాబాద్‌లోని నారాయణ గ్రూప్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అక్షర కన్వెన్షన్ మాదాపూర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి నిజామాబాద్ నుండి నారాయణ పాఠశాల అధ్యాపక బృందం హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణ పాఠశాలల డైరెక్టర్ రమాదేవి, జీఎం గోపాల్ రెడ్డి, హాజరై నిజామాబాద్ నారాయణ బ్రాంచ్ ఏజీఎం శివాజీ పాటిల్, జోనల్ కోఆర్డినేటర్ కల్పన, ప్రిన్సిపాల్ జోష్ణ, విపి అనిలా, ఏవో సురేష్‌ను ప్రశంసించి ఘనంగా సత్కరించి నగదు పురస్కారం బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా నారాయణ పాఠశాల నిజామాబాద్ ఏజీఎం శివాజీ పాటిల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో నారాయణ పాఠశాల నిజామాబాద్ ముందంజలో ఉండే విధంగా కృషిచేసిన తమ నారాయణ నిజామాబాద్ బ్రాంచ్ అధ్యాపక బృందానికి అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు విద్యతోపాటు ఏ లక్ష్యాన్ని ఎంచుకుంటారో ఆ లక్ష్యం వైపుగా తల్లిదండ్రులు కృషి చేయాలని అప్పుడే విద్యార్థులు అనుకున్న విద్యతోపాటు లక్ష్యాన్ని చేరుకునే స్థాయికి ఎదుగుతారని తెలియజేశారు. ఈ స్థాయిలో నిజామాబాద్ నారాయణ పాఠశాల ముందంజలో నిలిపిన అధ్యాపక బృందానికి, సహకరించిన తల్లిదండ్రులకు, విద్యార్థిని, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

లక్కీడ్రా విజేతలకు బహుమతుల ప్రధానం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి


బహుమతులు అందజేస్తున్న దృశ్యం

మండలంలోని హాస కొత్తూర్ లో స్థానిక పాంథర్స్ యూత్ 2017-18 పదవ తరగతి బ్యాచ్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయక మండపం వద్ద నిర్వహించిన లక్కీ డ్రా లో విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ మేరకు మంగళవారం నిర్వహించిన లక్కీ డ్రా లో మొదటి బహుమతి గెలుపొందిన గ్రామానికి చెందిన రేషమైన లక్ష్మి తేజ్ కు ఒక్క గ్రామ్ గోల్డ్, రెండవ బహుమతి గెలుపొందిన దేవి గంగాధర్ కు 10 గ్రాముల వెండి బహుమతులను విజేతలకు అందజేశారు. వినాయకుని లడ్డు కోసం నిర్వహించిన వేలం పాటలో అత్యధికంగా వేలం పాట పాడి గ్రామానికి చెందిన కోయాల్కర్ శివ కుమార్ లడ్డును తగ్గించుకున్నారు. విజేతలకు కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగల ప్రవీణ్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన లక్కీ డ్రా విజేతలను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాంథర్స్ యూత్ 2017-18 పదవ తరగతి బ్యాచ్ సభ్యులు ఆదర్శ్, రాజు గౌడ్, తరుణ్, కిరణ్, అన్వేష్, ఈశ్వర్, రోహిత్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు


బోధన్ : నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి


ఎడపల్లి : నిమజ్జనం చేసేందుకు చెరువు వద్ద పలువురు


ఆర్మూర్‌లో..

- పలుచోట్ల అన్నదానాలు
- లక్కీడ్రా నిర్వహించిన యూత్ సభ్యులు

నవతెలంగాణ-విలేకరుల బృందం

పట్టణంతో పాటు వివిధ గ్రామాలలో వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. కొన్ని గ్రామాలలో ప్రారంభమైన గణేశుల నిమజ్జన శోభాయాత్రలో యువకులు, పెద్దలు, చిన్నారులు సంబురంగా పాల్గొన్నారు. శోభ యాత్రలో భక్తుల నృత్యాలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కొన్ని మండపాలలో లడ్డును వేలం పాట నిర్వహించగా, మరికొన్ని చోట్ల అన్నదాన కార్యక్రమాలను నిర్విరామంగా కొనసాగించారు.

శోభాయమానంగా గణేష్ శోభాయాత్ర..

బోధన్ : గత 11 రోజులుగా విశేష పూజలు అందుకున్న వినాయకుడు మంగళవారం నిమజ్జనానికి తరలివెళ్లాడు. బోధన్ పట్టణంలోని శివాలయంలో ప్రతిష్ఠించిన సార్వజనిక్ గణేష్ శోభాయాత్ర శోభాయమానంగా కొనసాగింది. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, సబ్ కలెక్టర్ వికాస్ మహతో శోభాయాత్ర రథానికి ప్రత్యేక పూజలు ప్రారంభించి యాత్ర ప్రారంభించారు. అంతకుముందు శివాలయంలో వినాయకుడికి పూజలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అడిషనల్ డీజీపీ కోటేశ్వరరావు, ఏసీపీ శ్రీనివాస్ పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. అత్యవసర సమయంలో ప్రమాదాల నివారణకు అగ్నిమాపక శకటాన్ని సిద్ధంగా ఉంచారు.

లక్ష 40 వేలు పలికిన గణేషుడి లడ్డు..

బోధన్ సార్వజనిక్ గణేష్ లడ్డు వేలం నిర్వహించగా ఎరాజ్‌పల్లి సాయిరెడ్డి లక్ష 40 వేలకు వేలంలో గణేష్ లడ్డు దక్కించుకున్నారు. ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ఆయనకు లడ్డు అందించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మెన్ అంకు సంధ్య, కమిటీ చైర్మెన్ శ్రీకాంత్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మెన్ హరికాంత్ చారి,కౌన్సిలర్ శరత్ రెడ్డి, నాయకులు, ప్రజాప్రతినిధులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆర్మూర్ : క్షత్రియ సమాజ్ నాయకులు, డీకే ఆర్. కన్సల్టెంట్ అధినేత డీకే రాజేష్ కుటుంబ సభ్యులకు గణేష్ నిమజ్జనం నిర్వహించారు. పోలీస్, విద్యుత్, మత్స్యశాఖ, మున్సిపల్ శాఖ అధికారులు నిమజ్జనం కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.


నిజామాబాద్‌సిటీ : అన్నదానం చేస్తున్న దృశ్యం

మోపాల్ :మండల కేంద్రంలోని ఛత్రపతి శివాజీ గణేష్ యూత్ అధ్వర్యంలో గణనాథుడికి ఘనంగా వీడ్కోలు తెలిపారు. బ్యాండ్ మేలాలు, ఆట పాటలతో గణేష్ నిమజ్జన వేడుకలను ఛత్రపతి శివాజీ గణేష్ యూత్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు వంశీ, పురుషోత్తం, వినోద్, రంజిత్, గంగాధర్, హరీష్, అరవింద్, ప్రశాంత్, విశాల్, రాము, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వీరన్నగుట్ట సార్వజనిక్ గణేష్ మండలి శోభాయాత్ర..

రెంజల్ :మండలంలోని వీరన్నగుట్ట గ్రామంలోని రామాలయం నుండి ప్రారంభమైన సార్వజనిక్ గణేష్ మండలి శోభయాత్రను గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గుంజే గంగాధర్, ఆలయ కమిటీ చైర్మన్ శంకర్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షు లు రాయనర్స్, మీద్దే శంకర్ గౌడ్, మహేష్, చిన్ను, దేవేందర్, ఆనంద్, సాయి కిరణ్ గౌడ్, శ్రీకాంత్, సతీష్, నరేష్, రాజు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలోని సార్వజని గణేష్ మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రధాన వీధుల గుండా వినాయక శోభాయాత్ర ప్రారంభించారు. రామాలయం నుంచి శివాలయం వరకు తీసుకువెళ్లి అక్కడి నుంచి గ్రామంలోని ప్రధాన వీధులగుండా శోభయాత్రను నిర్వహిస్తారు. సార్వజనిక్ గణేష్ మండలి శోభాయాత్ర వెనకాల మిగతా గణనాథులు క్రమ పద్ధతిలో నిమజ్జనానికి తరలివెళ్తాయి. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్ కుమార్, మాజీ ఎంపీటీసీ కిషోర్, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ కురుమే శ్రీనివాస్, గ్రామపెద్దలు చందూర్ నరసయ్య, ఏం గోపాల్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు సగ్గు వెంకటి, రంజిత్ కుమార్, సాయిబాబా, శ్రీనివాస్, సగ్గు రవి, స్థానిక యువత తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం..

నిజామాబాద్ సిటీ :నిజామాబాద్ నగరంలోని పద్మానగర్ ప్రాంతంలో గల ఓం గణేష్ మండలి ఆధ్వర్యంలో వినాయక మండపాల వద్ద 11వ రోజు కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పద్మనగర్ వాసులు పెద్ద మొత్తంలో తరలివచ్చి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.

బాల్కొండ :మండల కేంద్రంలో పోచమ్మ గల్లీలో గణేష్ నిర్వాహకులు నవ యువ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రాలో ఒక గ్రామ్ గోల్డ్ గెలుపొందారు.

ఎడపల్లి :మండలంలోని పలు గ్రామాల్లో గణేష్ నిమజ్జనం సందర్భంగా శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం స్థానిక చెరువుల్లో వినాయకులను నిమజ్జనం చేశారు.

పేదలకు భూమి దక్కేవరకూ ఉద్యమం

- సాయుధ పోరాట యోధుల స్ఫూర్తితో..
- సిపిఐ(ఎం) డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్

నవతెలంగాణ-ఆర్మూర్

పేదలకు భూమి దక్కేవరకు సాయుధ పోరాట యోధుల స్ఫూర్తితో ఉద్యమాన్ని కొనసాగిస్తామని సిపిఐ(ఎం) డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్ అన్నారు. పట్టణంలోని శాస్త్రినగర్‌లో గల ఆ పార్టీ కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాటం సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన చారిత్రాత్మక పోరాటమని అన్నారు. ఆనాడు



మాట్లాడుతున్న పల్లపు వెంకటేశ్

దేశ్‌ముఖ్ దొరల భూస్వాముల, పటేల పట్వారీల, పెత్తనానికి దోపిడీలకు వ్యతిరేకంగా ఈ పోరాటం జరిగిందని అన్నారు. సాయుధ రైతాంగ పోరాటంలో 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచి పెట్టారని తెలిపారు. ఆ పోరాటంలో 4,000 మంది అమరులయ్యారని ఈ పోరాటం కమ్యూనిస్టుల తప్ప వేరే ఇతరులు ఎవరిది కాదని అన్నారు. అయితే అధికారంలోని బిజెపి ప్రభుత్వం ముస్లిం రాజుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంగా వక్రీకరించడం సరికాదని అన్నారు. ఈ పోరాటంలో నాలుగు వేల మంది తెలంగాణ ప్రజలు అమరులు అయ్యారని తెలిపారు. వారి త్యాగాల ఫలితం వృథా కాలేదని 10 లక్షల ఎకరాల భూమి పంచబడిందని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులు తప్ప ఎవరు కారని అన్నారు. తెలంగాణ రైతాంగ పోరాట స్ఫూర్తితో ప్రజలు తమ హక్కులకై ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలపై పోరాడాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కొండ గంగాధర్, సిపిఎం పార్టీ ఆర్మూర్ డివిజన్ కమిటీ సభ్యులు తోగటి బుమన్న, ఇడగోటి సాయిలు కుల్దిప్ శర్మ, కిషన్, కలిల్, సదమస్తుల అశోక్, చాకలి నర్సయ్య, కల్లుబా, వజీద్ హసిన, రషీద్ బేగం, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అటవీ భూమిని చదును చేస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

- మూడు బ్లేడ్ ట్రాక్టర్లు స్వాధీనం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కమ్మర్‌పల్లి అటవీ రేంజ్ పరిధిలోని కోనసముందర్ బీట్ మెండోరా గ్రామ శివారు కంపార్ట్మెంట్ నెంబర్ 94లో అటవీ భూమిని చదును చేస్తున్న బ్లేడ్ ట్రాక్టర్లను పట్టుకున్నట్లు అటవీ రేంజ్ అధికారి రవీందర్ నాయక్ తెలిపారు. ఆయన తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి.. కోన సముందర్ బీట్‌లోని మెండోరా గ్రామ శివారులో సోమవారం రాత్రి సిబ్బందితో కలిసి తను గస్తీ చేస్తున్న సమయంలో ట్రాక్టర్లకు లైట్లు లేకుండా అక్రమంగా అటవీ భూమిని చదును చేస్తున్నట్లు గమనించినట్లు తెలిపారు. వెంటనే అక్రమంగా భూమిని చదును చేస్తున్న మూడు బ్లేడ్ ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని అటవీ రేంజ్ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. అక్రమంగా భూమిని చదును చేస్తున్న ట్రాక్టర్లపై ఆరా తీయగా.. కోన సముందర్ గ్రామానికి చెందిన మొక్కల చిన్నయ్యకు చెందిన రెండు ట్రాక్టర్లు, భీంగల్ మండలం కుప్కాల్ గ్రామానికి చెందిన భూక్య గణేష్‌కు చెందిన ఒక ట్రాక్టర్‌గా విచారణలో తేలిందన్నారు. ట్రాక్టర్ యజమానులపై అటవీ చట్టం ప్రకారం చర్యలు తీసుకొని మూడు ట్రాక్టర్లను జప్తు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అటవీ రేంజ్ అధికారి రవీందర్ నాయక్ మాట్లాడుతూ అక్రమంగా అటవీ భూమిని చదును చేయడం, వన్యప్రాణులను వేటాడడం, కలప తరలించడం నేరమన్నారు. ఇలాంటి ఘటనలకు పాల్పడిన వారిపై అటవీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ గస్తీలో రవీందర్ నాయక్, బషీరాబాద్ బీట్ డిప్యూటీ రేంజ్ అధికారి ఏ.శ్రీనివాస్, భీంగల్ బీట్ డిప్యూటీ రేంజ్ అధికారి బి.దేవిదాస్, భీమ్‌నగర్ అటవీ సెక్షన్ అధికారి భూమయ్య, రేంజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని నరేంద్రమోడీ జన్మదిన వేడుకలు

- గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-విలేకరుల బృందం

ఎడపల్లి : మండలంలోని ఆయా గ్రామాల్లో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడపల్లి మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా శివాజీ విగ్రహం సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు వడ్డీ మోహన్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. జెండాకు గౌరవ వందనం చేశారు. అనంతరం ఎడపల్లి, జానకంపేట గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు ఎడపల్లికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు కందగట్ల రామచందర్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులను రాష్ట్ర నాయకులు వడ్డీ మోహన్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేశారు. కందగట్ల రామచందర్ సామాజిక సేవా కార్యక్రమంలో జోరుగా పాల్గొంటూ పేదవారితో పాటు, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ముందుకు రావడం అభినందనీయమని రాష్ట్ర నాయకులు వడ్డీ మోహన్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ బోధన్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ రెళ్ళ శ్రీధర్, ఎడపల్లి మండలాధ్యక్షులు కోల ఇంద్రకరణ్, నాయకులు మల్లెపూల శ్రీనివాస్, లక్ష్మణ్‌గౌడ్, కంటేడి గంగాధర్, సూర కిరణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ :మండల కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను బిజెపి స్థానిక నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గోపికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు మేక సంతోష్, గోపాల్ రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శుల ఎల్ పి పోచయ్య, ఈర్ల రాజు, లోలకు ఓడ్డెన్న, తగిలేపల్లి అంజయ్య, ఆర్మూర్ లడ్డు, సగ్గు రవి, దేశ్ముక్ రవి, రాజశేఖర్, స్థానిక బిజెపి యువత తదితరులు పాల్గొన్నారు.


ఎడపల్లిలో..

నందిపేట్ :భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని నందిపేట మండలంలో గ్రామగ్రామాన బీజేపీ ఆధ్వర్యంలో ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అర్చనలు, అన్నదానాలు నిర్వహించారు. మండల కేంద్ర నందికేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటుబుక్‌లు, పెన్నులను పంపిణీ చేశారు. నాయకులు గాండ్ల నర్సాగౌడ్, బీజేపీ మండల అధ్యక్షులు భూతం సాయిరెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు అడ్వకేట్ నాగ సురేష్, ఎలిగేటి రాజు, సూది సాయికుమార్, పటేళ్ల రాజు, లింగారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వీరేశం, లక్కంపల్లి చిన్నయ్య, నాగేశ్వర్ గంగాధర్, గోజూరు నరేందర్, హన్మండ్లు, చింత శ్రీనివాస్, కమ్మరి శ్రీకాంత్, గంధంగంగాధర్, కమలంకాకా, శ్రీపతి సాగర్, గంగాధర్, రొక్కడి సాగర్, కదారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-విలేకరుల బృందం


మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

నందిపేట్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్వోన్నత సచివాలయం ముందర నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ తలపెట్టిన తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు కాకుండా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ తల్లిని తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని అవమానపరిచిన రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసిస్తూ వెల్మల్ చౌరస్తాలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. 55 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో నెహ్రూ గాంధీ కుటుంబం ఈ దేశాన్ని దోపిడీ చేయడమే కాకుండా తెలంగాణ ఉద్యమానికి తెలంగాణ ఉనికి ఎటువంటి సంబంధం లేని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని కుట్రపూరితంగా కేవలం అధిష్టానం మెప్పు పొందడానికి ఏర్పాటు చేసి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల దృష్టిలో చెడ్డపేరు తెచ్చుకున్నారని రాబోయే కాలంలో మీకు తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిపేట్ మండల పార్టీ అధ్యక్షులు మచ్చర్ల సాగర్, జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు రాజన్న, సీనియర్ నాయకులు బాలగంగాధర్, దేవేందర్, రామారావు, మనోజ్ రావు, కేజీ సురేష్ ,సురేందర్, ప్రవీణ్, తల్వేద రాము, నాగరావు, దారం సురేష్, రఫిక్, శంకర్, భూమేష్, లక్ష్మణ్, కోట జాన్, భరత్, నరేష్, గంగాధర్, చిలుక భూమేష్, దాసు కృష్ణ, అశోక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

రెంజల్ : జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి అనంతరం పూలదండలతో సత్కరించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యం వచ్చిన రోజని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శేషు గారి భూమారెడ్డి, తెలంగాణ శంకర్, కాశం సాయిలు, గోపాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచులు ఫిరోజ్ ఉద్దీన్, అన్వర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

ఏర్గట్ల : తెలంగాణ అసెంబ్లీలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని పెట్టడాన్ని నిరసిస్తూ.. మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పూర్ణానందం మాట్లాడుతూ.. కేటీఆర్ అన్నట్లుగా తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే, రాజీవ్ గాంధీ విగ్రహాన్ని గౌరవప్రదంగా తొలగిస్తామన్న మాటకు ఏర్గట్ల బీఆర్ఎస్ పార్టీ తరపున కట్టుబడి ఉన్నాం అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన సొసైటీ సిఈఓ

నవతెలంగాణ-మెండోరా

బుస్సాపూర్ సొసైటీ సిఈఓ మహేష్ కుమార్ సావెల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇంచార్జీ సిఈఓగా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిఈఓ మాట్లాడుతూ సావెల్ సొసైటి పరిధిలో ఉన్న రైతులు పంట ఋణాలు తీసుకొనుటకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని నూతన రైతులు ఋణాల కొరకు, రుణమాఫీ పొందిన రైతులు రెన్యూవల్ చేసుకోవాలని కోరారు.


సొసైటిలో సిఈఓగా బాధ్యతలు స్వీకరిస్తున్న మహేష్ కుమార్

చివరి ఆయకట్టుకూ సాగునీరందిస్తాం

- ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్



చివరి ఆయకట్టుకూ వరకు రైతులకు సాగునీరు అందిస్తామని స్థానిక ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని ఉమ్మెడ శివారులో గల అర్గుల్ రాజారాం గుత్ప ఎత్తిపోతల నుండి ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డితో కలిసి మంగళవారం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాలు సమృద్ధిగా కురవడంతో ఖరీఫ్ పంట కోసం గుత్ప ఎత్తిపోతల నుండి నీటిని విడుదల చేసినట్టు తెలిపారు. మొత్తం 34,650 ఎకరాలకు నీరందిస్తామని వివరించారు. దీని ద్వారా ఆర్మూర్, నందిపేట్, మాక్లూర్, ఆలూర్, వేల్పూర్, జక్రాన్‌పల్లి రైతులకు నీరు అందుతుందని వివరించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సాయిరెడ్డి, కొండూరు మాజీ ఎంపీటీసీ రాజు, లక్కంపల్లి చిన్నయ్య, సాయి కిరణ్, పెయింటర్ రాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

- ప్రభుత్వ కార్యాలయాల ఎదుట జాతీయ జెండావిష్కరణ

నవతెలంగాణ-విలేకరుల బృందం

సెప్టెంబర్ 17న ప్రభుత్వ పాలన నిర్ణయించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంతో పాటు, ఎడపల్లి, రెంజల్, మోపాల్, బాల్కొండ, నిజామాబాద్ రూరల్, కమ్మర్‌పల్లి, చందూర్, కోటగిరి, మోర్తాడ్, డిచ్‌పల్లి, ఇందల్‌వాయి, ముప్కాల్ మండలంలోని పలు గ్రామాలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల వద్ద జెండాను ఎగురవేసి జెండావందనం చేశారు.


మాక్లూర్ : ప్రాథమిక సహకార సంఘంలో..


బాల్కొండ : గ్రామ పంచాయతీ వద్ద


బోధన్ : జెండావందనం చేస్తున్న సబ్ కలెక్టర్


ఆర్మూర్ : జెండావందనం చేస్తున్న అడిషనల్ డీసీపీ


కంఠేశ్వర్ : సీపీ కార్యాలయంలో..


డిచ్‌పల్లి : ఇందల్‌వాయి పోలీస్‌స్టేషన్‌లో..

పలుచోట్ల స్వచ్ఛత హీ సేవ

- మొక్కలు నాటిన ఎంపీడీవోలు

నవతెలంగాణ-విలేకరుల బృందం


జక్రాన్‌పల్లి: తొర్లికొండ ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటుతున్న ప్రధానోపాధ్యాయుడు

జక్రాన్‌పల్లి : మండలంలోని తొర్లికొండ ప్రాథమిక పాఠశాలలో స్వచ్ఛత హీ సేవ పక్షోత్సవాలను పురస్కరి ంచుకొని మొక్కలను నాటారు. ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు ఈ పక్షోత్సవాలను నిర్వహించనున్నట్టు తెలిపారు. మొక్కలు నాటిన వారిలో ఆరోగ్య ప్రదాయిని తేజస్వి, ప్రధానోపాధ్యాయులు జంగం అశోక్, ఏఎన్ఎం జ్యోతి, అంగన్వాడీ కార్యకర్తలు త్రివేణి, సువార్త, ఆశా కార్యకర్త కృష్ణవేణి, పంచాయతీ కారోబార్ సుభాష్, భానుచందర్, ఉపాధ్యా యులు విజయలక్ష్మి, హరికృష్ణ, లలితా పాల్గొన్నారు.

ధర్పల్లి : నేటినుండి అక్టోబర్ 2 వరకు జాతీయ స్థాయిలో ప్రభుత్వ ఆదేశానుసారం మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం స్వచ్ఛత సేవ పక్షోత్సవాల్లో భాగంగా చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించినట్టు ఎంపిడిఓ బాల కృష్ణ తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఎంపీడీవో..

కోటగిరి : స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం కోటగిరి మండల కేంద్రంలోని ట్రాన్స్‌కో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమములో ఎంపీవో చందర్, ఏపీవో గంగారం, మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు, వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి, మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత హి సేవలో మొక్కలు నాటిన ఎంపీడీఓ..

వర్ని : స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా పిపివి పురంలో ఎంపీడీవో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, టిప తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి : మండలంలోని నడిపల్లి మేజర్ గ్రామ పంచాయతీలో గ్రేడ్ వన్ కార్యదర్శి కార్యదర్శి నెట్టు కిషన్ రావు జెండా ఆవిష్కరణ చేశారు. మండల అభివృద్ధి అధికారి ఆకుల రవీందర్, మండల పంచాయత్ అధికారి గడ్డం శ్రీనివాస్ గౌడ్ స్వచ్ఛత ప్రతిజ్ఞ, మానవహారం చెట్లను నాటారు. గ్రామ ప్రజలకు ప్రత్యేక పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహిళా సంఘాలు ప్రతినిధులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గల్ఫ్ కార్మికుల ఆశలపై నీళ్లు చల్లిన ప్రభుత్వం

- ప్రవాస భారతీయుల హక్కుల సంక్షేమ వేదిక అధ్యక్షులు కోటపాటి నరసింహానాయుడు

నవతెలంగాణ-ఆర్మూర్

గల్ఫ్ కార్మికుల ఆశలపై రాష్ట్ర ప్రభుత్వం నీళ్ల చల్లిందని ప్రవాస భారతీయుల హక్కుల సంక్షేమ వేదిక అధ్యక్షులు కోటపాటి నరసింహనాయుడు అన్నారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17వ తేదీలోపు సమగ్ర ఎన్నారై పాలసీ, గల్ఫ్ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కి కంటి తుడుపు చర్యగా జీవోఎంఎస్ 205 విడుదల చేసి గంపెడు ఆశతో ఉన్న గల్ఫ్ కార్మికులను నిరాశపరిచిందని వివరించారు. ఏదో కంటితుడుపు చర్యగా ప్రగతి భవన్‌లో వినతిపత్రాలు స్వీకరిస్తామని, గల్ఫ్ దేశాలలో చనిపోయిన వారికి ఐదు లక్షల నష్టపరిహారం చెల్లిస్తామని అదీ కేవలం 7 దేశాలలో ఎవరైనా చనిపోతే వారికి మాత్రమే వర్తిస్తుందని పేర్కొన్నడం, ఇతర దేశాలకు వలసపోయిన పేద కార్మికుల ఆశలపై నీళ్ల చల్లడమేనని తెలిపారు.



ఆయాచితం నటేశ్వరశర్మ మృతికి నివాళి

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

డాక్టర్ ఆయాచితం నటేశ్వర శర్మ సాహితీ సేవలు సమాజానికి ఎంతో ఉపయోగకరమైనవని వారి అడుగుజాడల్లో కవులు నడవాలని పలువురు వక్తలు కవులు పేర్కొన్నారు. మల్లినాథ శ్రీ కళా పీఠం ఏడుపాయల సంస్థాన్ నిజామాబాద్ శాఖ ఆధ్వర్యంలో లక్ష్మీ గణపతి మహాలయం హాల్‌లో డాక్టర్ ఆయాచితం నటేశ్వర శర్మ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నటేశ్వర శర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. వారి ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ దృశ్యకవి అమరుకుల చక్రవర్తి మాట్లాడుతూ జీవన సాహిత్యాన్ని జీవన సరళిని గూర్చి ప్రస్తావించారు. వారి సాహిత్య సేవలు మరువలేవని కొనియాడారు. జాతీయ కార్యవర్గ అధ్యక్షులు బి వెంకట కవి మాట్లాడుతూ సాహితీ శ్రేష్టయని జ్ఞాన విజ్ఞాన ప్రజ్ఞానీ అని సమాజానికి వారి రచనలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. బ్రహ్మర్షి అరుణ్ కుమార్ శర్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. ఉన్న అనుబంధాన్ని వారితో ఉన్న సంబంధాన్ని సాహిత్య అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. మల్లినాథ సూరి కళాపీఠం నిజామాబాద్ శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పేరం సంధ్యారాణి, సాయిలు టేకుర్ల మాట్లాడుతూ ఇందూరు జిల్లా సాహిత్య అనుబంధం నటేశ్వర శర్మతో ఉన్నటువంటి అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వారిని ప్రతి ఒక్కరూ మార్గదర్శకంగా తీసుకోవాలని అన్నారు. అలాగే పలువురు ప్రముఖ కవులు వారితో ఉన్న సాహిత్య అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కళాపీఠం సభ్యులు సూక్తి సత్యం, విజయలక్ష్మి అరుణ్, అరుంధతి, సత్యనారాయణ పాల్గొన్నారు.

న్యాయవాది మృతిపట్ల సంతాపం

నవతెలంగాణ-కంఠేశ్వర్

సీనియర్ న్యాయవాది దండముడి కృష్ణ మృతి పట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం అత్యవసర సమావేశం నిర్వహించి సంతాప తీర్మానం చేసినట్లు బార్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్ తెలిపారు. న్యాయవాదిగా, ట్రైపిస్టుగా కృష్ణ తనదైన ముద్ర వేశారని జగన్ పేర్కొన్నారు. జిల్లా కోర్టుహాల్‌లో నిర్వహించిన సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల జిల్లా జ్యూడిషియరి తరపున సంతాపం వ్యక్తం చేశారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శ

నవతెలంగాణ-బాల్కొండ

మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన రాకేష్ అనే బాలుడు ఇటీవల దారుణంగా హత్యకు గురవడంతో తీవ్ర దుఃఖంలో ఉన్న బాలుడి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్‌రెడ్డి మంగళవారం పరామర్శించి ధైర్యాన్ని కల్పించారు.

సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమే

నవతెలంగాణ-బోధన్

సెప్టెంబర్ -17 విమోచన కాదు, విలీనము కాదు, ముమ్మాటికి విద్రోహ దినమేనని సిపిఐ(ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్ అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలో పీఆర్‌టీయూ భవన్‌లో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో బి.మల్లేష్ మాట్లాడారు.

బాంచన్ దొర అన్నప్రజలతోనే బందూక్‌లు పట్టించిన చరిత్ర కమ్యూనిస్టులది

- వీర తెలంగాణ రైతాంగసాయుధ పోరాట వారోత్సవ సభలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొత్త నర్సింలు

నవతెలంగాణ-భిక్కనూర్

నిజాం ప్రభువుల, దొరల గడీల ముందు కాలుమొక్కుతా బాంచన్ అని చెప్పి బానిసలుగా పనిచేస్తూ సర్వస్వాన్ని అప్పగించి భూములను సైతం కోల్పోయినటువంటి ప్రజలను చైతన్యం చేసి బాంచన్ దొర అని చెప్పి కాళ్లు మొక్కిన ప్రజలతోనే బందూకులను పట్టించిన ఘన చరిత్ర కమ్యూనిస్టులదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొత్త నరసింహులు అన్నారు. మండలంలోని జంగంపల్లి గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా జరిగిన సభలో



మాట్లాడుతున్న కొత్త నర్సింలు

మాట్లాడారు. నిజాం ప్రభువులు ఈ ప్రాంత ప్రజల, రైతుల భూములను గుంజుకొని శిస్తు ,పన్నుల పేరుతో తల వెంట్రుకలు మొదలు.. ప్రజలు వేసుకునే దుస్తులకు పన్నులు వేసి అవి నిజాంకు కట్టలేక భూములను అప్పగించారన్నారు. దీనికి వ్యతిరేకంగా ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఎక్కడికక్కడ దళాలుగా ఏర్పడి పెద్ద ఎత్తున పోరాటం జరిగినప్పుడు నిజాం లొంగిపోయాడని ఆ ఉద్యమం విజయం అనంతరం లక్ష ఎకరాల భూ పంపిణీ కమ్యూనిస్టులు చేశారన్నారు. ఆ పోరాటంలో వేలమంది కమ్యూనిస్టులు అసలు బాసినట్టు గుర్తుచేశారు. షేక్ బందగి అనే ముస్లిం యువకుడు మొట్టమొదటిసారి ప్రాణాలు కోల్పోయాడని మొన్నటి వరకు ఉన్నటువంటి మల్లు స్వరాజ్యం, చిట్యాల ఐలమ్మ లాంటి ఎందరో నాయకులు ఈ పోరాటంలో పాల్గొని భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని అమరవీరుల ఆశయ సాధన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ కార్యదర్శి పేరం నర్సవ్వ, నర్సింలు, కొంగ సత్యనారాయణ పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలి



సమావేశమైన నాయకులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం సభ్యులు రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గోలి లింగాల్ , మాల్ తుమ్మెద, వదలపర్తి, పోచారం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల తో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై గ్రామాలలో ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో తాండూరు సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు రెడ్డి, విక్రాంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ రాగూర్, మండల ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-రామారెడ్డి

కేటీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. మండల కేంద్రంలో గల విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు రవీందర్ గౌడ్, గురజాల నారాయణరెడ్డి, గడ్డం రవీందర్ రెడ్డి, రాజేందర్ గౌడ్, బుచ్చిరెడ్డి, కొత్తోల గంగారాం, ప్రభాకర్ రావు, భాను రీ నర్సారెడ్డి, పడిగెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తాం

- దుర్కి సర్పంచ్ పదవికి ఎస్సీ రిజర్వేషన్ చేయాలని అడిషనల్ కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-నసురుల్లాబాద్

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌కు ఒక్క సారి తమకు అవకాశం కల్పించాలని, రిజర్వేషన్‌లో భాగంగా ఎస్సీ ఇవ్వాలని, గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాం అంటూ పలువురు యువకులు సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. మంగళవారం నసురుల్లాబాద్ మండలం దుర్కి గ్రామానికి చెందిన అంబేద్కర్ సంఘం సభ్యులు దుర్గి గ్రామానికి ఎస్సీ రిజర్వుడు చేయాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయికి వినతి పత్రం అందజేశారు. గ్రామంలో ఎంతోమంది యువతీయువకులు ఉన్నత చదువులు చదువుకొని ఉన్నారని, 30 శాతం ఎస్సీల జనాభా ఉందని తెలిపారు.

ఎల్లమ్మ ఆలయానికి గంట విరాళం

నవతెలంగాణ-సదాశివనగర్

మండలం లోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలోని రేణుక ఎల్లమ్మ ఆలయానికి 5 కిలోల పంచలోహ గంటను మంగళవారం రిటైర్డ్ టీచర్ పైడి గోపాల్ రెడ్డి తన భార్య సావిత్రి జ్ఞాపకార్థం అందజేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో గోపాల్ రెడ్డిని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు తిరుమల చక్రధర్ గౌడ్ సొసైటీ అధ్యక్షుడు ఎండ్రియాల సాయగౌడ్ గౌడ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మిలాద్ ఉన్ నబి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రోజు మండల కేంద్రంలో గల దీనితాలిం మర్కజ్‌లో విద్యార్థులు మిలాద్ ఉన్ నబి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.

ఏ లక్ష్యం ఉండని వాడు

ఎదుటివాడి లక్ష్యానికి బానిస అవుతాడు

నవతెలంగాణ-భిక్కనూర్

ప్రతి విద్యార్థి జీవితంలో లక్ష్యాలు కలిగి ఉండాలని ఆ లక్ష్యం పట్ల నిరంతరం శ్రమిస్తూ ఉండాలని వ్యక్తిత్వ వికాస ప్రేరకుడు రమేష్ చైతన్య సూచించారు. లక్ష్యం లేకపోతే ఎదుటివాడి లక్ష్యానికి బానిస అవుతాడని తెలిపారు. మండలంలోని బస్వాపూర్ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వ్యక్తిత్వ వికాస అవగాహన కార్యక్రమంలో జీవితంలో లక్ష్యాలు, సవాళ్లు అనే అంశంపై ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్, స్పీకర్ రమేష్ చైతన్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయదేవ్ పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి బీమా చెక్కు అందజేత

నవతెలంగాణ-కామారెడ్డి

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మంగళ కిషన్ మృతిచెందగా ఆయన భార్య విజయకు మాజీ విప్ గంప గోవర్ధన్ పార్టీ సభ్యత్వ రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. అంతకుముందు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సన్నపల్లి తాజా మాజీ సర్పంచ్ ద్యాప హన్మండ్లు, పార్టీ గ్రామ అధ్యక్షులు చిదుర రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ చందన వెంకట రాజయ్య, నాయకులు ఏలూరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ రికార్డుల పరిశీలన



రికార్డులు తనిఖీ చేస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూరు పట్టణ కేంద్రంలో ఉన్న గ్రామపంచాయతీ రికార్డులను ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటి పన్ను వసూళ్లు, గృహ అనుమతులు , ఇతర రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రెండవ సాధారణ ఎన్నికల్లో భాగంగా గ్రామంలోని బూతులను పరిశీలించి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడు కు సూచించారు.

కరాటేలో రాణిస్తున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థి



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని జంగంపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి కావేరి అంతర్జాతీయ స్థాయిలో కరాటే పోటీలలో రాణించినందున పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్ అభినందించారు. మంగళవారం పాఠశాలలో విద్యార్థి కావేరిని అభినందిస్తూ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు తనకు నైపుణ్యం ఉన్న రంగాలలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐని సన్మానించిన యూత్ సభ్యులు



ఎస్ఐని సన్మానించిన యువకులు

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండల కేంద్రంలో గణేష్ నిమజ్జనం శాంతియుతంగా జరిపి నందుకు ఎస్సై ఆంజనేయులును రామ్ దళ్ యూత్ సభ్యులు మంగళవారం సన్మానించారు. అదేవిధంగా నిమజ్జానికి సహకరించిన పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ , అగ్నిమాపక సిబ్బంది , గ్రామ పంచాయితీ శాఖ లా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మహేష్ ,సాయి అజయ్ ,ఆదర్శ్, గంగాధర్, రాజశేఖర్ ,గంగుల్లి, పాల్గొన్నారు.

ఘనంగా గణేష్ నిమజ్జనం



కోలాటం ఆడుతున్న మహిళలు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో వ్యాప్తంగా భక్తులు ఘనంగా గణనాథుని శోభయాత్ర నిర్వహించారు. మండల కేంద్రంలోని శివ సాయి గణేష్ మండలి వద్ద లడ్డు వేలంపాట నిర్వహించగా మండల కేంద్రానికి చెందిన ప్రవీణ్ హరీష్ అనే కుర్రోళ్ల 52,500 రూపాయలకు స్వీకరించారు. మండల వ్యాప్తంగా పోలీస్ సిబ్బంది లు గణేష్ నిమజ్జనన్ని శాంతియుతంగా జరిగే విధంగా పకడ్బంది ఏర్పాట్లు చేశారు.